**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.16-04-2026న మధ్యాహ్నం గం.03-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/1- భారత ప్రభుత్వం వారు అమలు చేస్తున్న అమృత్ పథకాన్ని సంబంధిత పట్టణ స్థానిక సంస్థలు (ULBs)లో అమలు చేయుటకై, APUFIDC వారు CMMU క్రింద శ్రీ బి. చిరంజీవి గారిని అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్‌పర్ట్ (UIE)గా విజయవాడ నగర పాలక సంస్థలో RoC. No. 210/ AMRUT/ APUFIDC/2016, తేదీ: 03-03-2016 ప్రకారం నియమించగా, మిషన్ కాలపరిమితి వరకు ప్రతి సంవత్సరము పొడిగించబడినది.

పై నియామకాన్ని అనుసరించి, 2016 సంవత్సరం నుండి శ్రీ బి. చిరంజీవి గారు విజయవాడ నగర పాలక సంస్థలో అమృత్ 1.0, కృష్ణా పుష్కరాలు - 2016, స్కాచ్ అవార్డులు, పార్కులు అభివృద్ధి, RFP పత్రాల తయారీ, విశ్లేషణలు, క్లైమేట్ స్మార్ట్ సిటీస్ అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్, స్వచ్ఛ భారత్ మిషన్, ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ వంటి కార్యక్రమాలలో సేవలు అందించారు.

ప్రస్తుతం, అమృత్ 2.0 మరియు 15వ ఫైనాన్స్ గ్రాంట్ పనులు వంటి అనేక ప్రాజెక్టులకు సహకారం అందిస్తూ, AMRUT CMMU & VMC Projects PMU లో విధులు నిర్వహిస్తున్నారు. వారి కాంట్రాక్ట్ కాలపరిమితి విజయవాడ నగర పాలక సంస్థతో 30-04-2026 నాటికి ముగియుచున్నది.

అమృత్ 2.0 పథకం మరియు 15వ ఫైనాన్స్ గ్రాంట్ పనులు కొనసాగించుచుండగా, 16వ ఫైనాన్స్ ప్రణాళికను భారత ప్రభుత్వం నిర్దేశించిన నేపథ్యంలో, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Rt.No.93, తేదీ: 25.02.2022 న MA&UD విభాగం ద్వారా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, సిటీ మిషన్ మేనేజ్‌మెంట్ యూనిట్ (CMMU)లో అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్‌పర్ట్ (UIE) ను సంబంధిత ULB ద్వారా నియమించవలసినదిగా తెలియజేయబడినది.

అందువలన, విజయవాడ నగర పాలక సంస్థలో నిర్వహించబడుతున్న వివిధ ప్రాజెక్టులపై అనుభవం మరియు అవగాహన కలిగి ఉన్న శ్రీ బి. చిరంజీవి గారి సేవలు అవసరమని భావించబడినందున, వారి పని కాలపరిమితిని మరో ఒక సంవత్సరానికి పొడిగించుటకు, మరియు ఆ పొడిగించిన కాలానికి నెలకు రూ.1,10,000/- చొప్పున మొత్తం రూ.13,20,000/- ను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు ఆమోదం కోరుతూ, ఈ విషయాన్ని సాధారణ స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.

కావున, శ్రీ బి. చిరంజీవి గారి పని కాలపరిమితిని మరో ఒక సంవత్సరం, అంటే 01.05.2026 నుండి 30.04.2027 వరకు పొడిగించుటకు ఆమోదం నిమిత్తము సాధారణ స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.సిఇ-127370/2019)

2/2- విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రజల సౌకర్యార్థం వారి సమీపములో సచివాలయాల నందు విధులు నిర్వహించుటకు గాను సర్కిల్ -2 పరిధిలో మొత్తము 96 సచివాలయములు గలవు. వాటిలో 56 సచివాలయములు గవర్నమెంట్ భవనముల యందు నిర్వహించుచున్నాము. మిగిలిన 40 వార్డు సచివాలయములను ప్రైవేట్ బిల్డింగ్స్ నందు గవర్నమెంట్ వారి **G.O Ms.No.37, Finance (FMU-TT&B)** డిపార్ట్ మెంట్, తేది.07-03-2016 ను అనుసరించి చదరపు అడుగుకు రూ.15/- చొప్పున అద్దె ప్రాతిపాదికన తీసుకొనబడినవి.

విజయవాడ నగరపాలక సంస్థ G.O ను అనుసరించి స్థాయి సంఘం వారి తీర్మానం నెం.80, తేది.12-02-2020 న ప్రైవేట్ బిల్డింగ్స్ నకు 2 నెలల అద్దె అడ్వాన్స్ మరియు చదరపు అడుగుకు రూ.16/- నుండి రూ.19/- చొప్పున, గవర్నమెంట్ వారు నిర్ణయించిన చ.అ. రూ.15/- నకు గాను అదనపు ఖర్చును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి చెల్లించుటకు గాను ది.01-01-2024 నుండి 31-12-2025 వరకు రెండు సంవత్సరముల కాలమునకు ఆమోదించడం జరిగినది.

సర్కిల్-2 పరిధి యందు ఉన్న సచివాలయములకు ప్రైవేట్ భవనము చదరపు అడుగు ఒక్కింటికి రూ.15/- నుండి రూ.19/- చొప్పున ది.01-01-2024 నుండి 31-12-2025 వరకు అద్దె చెల్లించుటకు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.SCR No.2023-2024/264, తేది.28-02-2024న ఆమోదించినారు. సదరు తీర్మానమును అనుసరించి ప్రైవేట్ భవనముల యందు నిర్వహించబడుచున్న సచివాలయముల లీజు కాలమును పెంపుదల చేయటమైనది.

22 సచివాలయముల ప్రైవేట్ భవనముల రెండు సంవత్సరముల లీజు కాలము ది. 31-12-2025 న ముగిసియున్నది మరియు సచివాలయము 239, 240 & 241 ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ నందు వుండుటచే, ప్రజల సౌకర్యార్ధం సదరు సచివాలయములు వేర్వేరు ప్రైవేటు భవనములకు మారుచున్నందున సదరు 239, 240, 241 ప్రైవేటు భవనములు ది.01/03/2026 నుండి ది.28/02/2028 వరకు లీజు పద్ధతి పై కొత్త భవనములను అద్దె ప్రాతిపదికన తీసుకొనబడినవి.

కావున సదరు 22 వార్డు సచివాలయములకు సంబందించిన భవన యజమానుల వద్ధ నుండి ది. 01-01-2026 నుండి 31-12-2027 వరకు మరియొక రెండు సంవత్సరముల కాలము వరకు 5% చొప్పున పెంపుదలపై సదరు భవనములను విజయవాడ నగరపాలక సంస్థ వారికి లీజు పొడిగించుటకు గాను మరియు 239, 240 & 241 సచివాలయములను లీజు పద్ధతి పై ది.01/03/2026 నుండి ది.28/02/2028 కొత్త భవనములను అద్దె ప్రాతిపదికన తీసుకొనుటకుగాను వారి యొక్క అంగీకారమును తెలియచేయుచూ నూతన లీజు అగ్రిమెంట్ పత్రములను స్వీకరించడం జరిగినది .

కావున, పై తెలిపిన 25 వార్డు సచివాలయముల భవన యజమానుల వివరములు అనగా ది.01-01-2026 నుండి ప్రస్తుత అద్దె పై 5% పెంపుదల మరియు ది.01/03/2026 నుండి ది.28/02/2028 కొత్త భవనములను లీజు పద్ధతిపై తీసుకొను వివరములు ఈ క్రింది చూపిన పట్టిక నందు తెలియపరచటమైనది.

VIJAYAWADA MUNICIPAL CORPORATION

Statement showing the Sachivalayams located in Private Buildings and their Lease Period

| Sl. No. | Elec. Ward | Name of the Private Building Owner | No.of Sachivalayam Accommodated | Total Extent in Square feet | New Lease Date | | Old Rent permonth (Rs.) | 5% Enhancement Rent Rs. | Enhanced Rent to be paid |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | From | To | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | 44 | Malladi Nagamani, | 202, 203, 204 | 2000 | 01-01-2026 | 31-12-2027 | 39690 | 1985 | 41675 |
| 2 | 45 | M.Rambabu | 206 | 660 | 01-01-2026 | 31-12-2027 | 12600 | 630 | 13230 |
| 3 | 45 | Vallaboina Venkata Nagaraju, S/o V.V.V.Hanumantharao | 207, 208, 209, 210 | 3522 | 01-01-2026 | 31-12-2027 | 66011 | 3301 | 69312 |
| 4 | 46 | Lanka Rajesh, S/o (Late) Venkateswararao, | 212 | 656 | 01-01-2026 | 31-12-2027 | 11576 | 579 | 12155 |
| 5 | 46 | Smt.Jalasutram Ramulamma, W/o Narasimharao, | 213 | 690 | 01-01-2026 | 31-12-2027 | 12172 | 609 | 12780 |
| 6 | 51 | Smt.Musunuri Sailaja, W/o M.Samba Siva Rao, | 228, 229, 230 | 3000 | 01-01-2026 | 31-12-2027 | 49612 | 2481 | 52093 |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 7 | 53 | 1) Smt.Gunduboyina Padma, W/o G.Koti Prasad, 2) Gunduboyina Koti Prasad, S/o Venkataratnam, | 250, 251 | 1950 | 01-01-2026 | 31-12-2027 | 36549 | 1827 | 38376 |
| 8 | 53 | Smt.Boyapati Mangamma, W/o B.Chinachennaiah, | 247, 249 | 2000 | 01-01-2026 | 31-12-2027 | 37486 | 1874 | 39359 |
| 9 | 55 | Tella Ratna Deepika, W/o Boppuri Rajkumar, (GPA Holder) Tella Devadattham, S/o T.J.Sundararao, | 259, 260 | 1480 | 01-01-2026 | 31-12-2027 | 24476 | 1224 | 25699 |
| 10 | 56 | Pitla Mohana Rao, S/o Narasimha Rao, | 264 | 1050 | 01-01-2026 | 31-12-2027 | 18522 | 926 | 19448 |
| 11 | 58 | Ch.Satya Subrahmanyam | 277 | 1001 | 01-01-2026 | 31-12-2027 | 15766 | 788 | 16554 |
| 12 | 58 | Sri T.Gangadhara Rao S/o Krishna | 278 | 718 | 01-01-2026 | 31-12-2027 | 12679 | 634 | 13313 |
| 13 | 58 | Smt.Polakam Rama Sundari, W/o Rama Chandrarao, | 279 | 919 | 01-01-2026 | 31-12-2027 | 15711 | 786 | 16497 |
| 14 | 58 | Gunja Sudhakar | 276 | 806 | 01-01-2026 | 31-12-2027 | 15986 | 799 | 16785 |
| 15 | 59 | Devi Reddy Lokeswara Reddy, S/o D.Venkata Reddy, | 280 | 765 | 01-01-2026 | 31-12-2027 | 13495 | 675 | 14170 |
| 16 | 59 | Kollipara Venkata Lakshmi Narayana, S/o (Late) Ramasubbarao, | 284, 285 | 1229 | 01-01-2026 | 31-12-2027 | 21679 | 1084 | 22763 |
| 17 | 1 | Paladugu Bala Sekhara Rao | 01,02,03 | 3840 | 16-12-2025 | 15-12-2027 | 63504 | 3175 | 66679 |
| 18 | 1 | Atmakuri Veeraraju, | 4 | 900 | 01-01-2026 | 31-12-2027 | 14884 | 744 | 15628 |
| 19 | 1 | Mohammed Inayatulla, | 238 | 780 | 01-01-2026 | 31-12-2026 | 12679 | 634 | 13313 |
| 20 | 5 | Attili Sirisha | 29,30,31 | 1803 | 01-01-2026 | 31-12-2027 | 42222 | 2111 | 44333 |
| 21 | 5 | Surendra Babu Sajja | 94 | 835 | 01-01-2026 | 31-12-2027 | 13151 | 658 | 13809 |
| 22 | 20 | V.Rama Krishna Prasad | 95 | 806 | 01-01-2026 | 31-12-2027 | 12695 | 635 | 13330 |
| 23 | 58 | Thotakura Suresh | 239 | 1100 | 01-03-2026 | 28-02-2028 | 16000 | - | 16500 |
| 24 | 58 | Bade Sai Krishna | 240 | 1450 | 01-03-2026 | 28-02-2028 | 16000 | - | 16000 |
| 25 | 58 | 1) Kavadi Sailaja 2) Galeti Venkateswararao | 241 | 1307 | 01-03-2026 | 28-02-2028 | 16000 | - | 16000 |
| | | **TOTAL** | | | | | **611644** | **28157** | **639801** |

కావున G.O.Ms.No.37, తేది. 07-03-2016 ను అనుసరించి పై తెలిపిన 22 (వరుస నెం.1 నుండి 22 వరకు) సచివాలయముల అద్దె భవనములకు 5% అద్దె పెంపుదలతో రెండు సంవత్సరములు పై తెలిపిన విధముగా అద్దె పెంపుదల చేయుచూ మరియు ది.01/03/2026 నుండి ది.28/02/2028 (వరుస నెం.23 నుండి 25 వరకు) కొత్త అద్దె భవనములను లీజు పద్ధతిపై తీసుకొను విషయముపై స్థాయి సంఘము వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.

(RC.AC2/ A6-103301/2020)

16/4/26
సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

16/04/26

16.4.26

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, NTR జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,
" : కమీషనరు గారి టేబుల్ నకు.
" : నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె.ప్రభుదాస్,
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: 20-04-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయి సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.16-04-2026 మధ్యాహ్నం గం.03-00 లకు జరిగిన స్థాయి సంఘ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,
20/4/26
సెక్రటరీ i/c.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

" : కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.16-04-2026న జరిగిన స్థాయి సంఘ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1 / 1 | ఆమోదించడమైనది. |
| 2 / 2 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

20/4/26
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.